

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 15 నవంబర్ 2023 | www.navatelangana.com

అసమ్మతి..ఐక్యత



- కలిసి పనిచేసేందుకు కలిపిన చేతులు
- గులాబీల బుజ్జగింపులపర్వం
- చేజారుతున్న కమలం రేకులు
- నేడు నామినేషన్ల ఉపసంహరణతో స్పష్టత

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలోని 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పక్షాల అభ్యర్థులు ప్రచారాలతో పాటు అసమ్మతుల్ని తగ్గించుకోవడం, అలకల్ని బుజ్జగించడం, పక్క పార్టోళ్లను మచ్చిక చేసుకోవడం కనిపిస్తుంది. ధన రాజకీయాల ప్రభావం సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాలపై తీవ్రంగా ఉందనే చెప్పాలి. ఉద్దండ నాయకులే కాకుండా ఆర్థిక పరిపుష్టికల్గిన అభ్యర్థులు పోటీ చేస్తుండడంతో డబ్బు ప్రభావం తీవ్రంగా కనిపిస్తుంది. తన గెలుపు కోసం సహకరించాలని స్వంత పార్టీ అసమ్మతివాదుల్ని బుజ్జగిస్తున్నారు. అట్లనే పక్క పార్టీలోని అసమ్మతుల్ని మచ్చిక చేసుకుంటున్నారు. దీంతో పార్టీ పిరాయింపుల పర్వం జోరుగా సాగుతోంది. వ్యక్తులు, విధానాలు నచ్చక పార్టీ మారడం సహజం కానీ..! రెండు మూడు పార్టీలు మారుతుండడంతో ప్రజలు అసహించుకుంటున్నారు.

కలిసిన చేతులు చేయూతనిచ్చేనా

కాంగ్రెస్ పార్టీలో టికెట్లు రాక అసమ్మతి గళం వినిపించిన నాయకుల్ని బుజ్జగిస్తున్నారు. నర్సాపూర్ టికెట్ రాలేదని రెబల్‌గా నామినేషన్ వేసిన గాలి అనిల్‌కుమార్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఇద్దరు చేతులు కలిపారు. అనిల్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడం వరకు సరె కలిసి పనిచేస్తారా..? చూడాలి. నర్సాపూర్ మండలంలో తప్ప ఆ ఇద్దరు నేతలు కలిసి ప్రచారం చేయకపోవచ్చనే చర్చ ఉంది. ఎందుకంటే క్షేత్ర స్థాయిలో ఆ ఇద్దరి అనుచరుల మధ్య సఖ్యత మిగతా 2లో

పాలక పార్టీల్లో నిన్నటి వర కు రగిలిన అసమ్మతి సెగలు.. బుజ్జగింపులు.. బేరసారాలతో చప్పున చల్లారాయా..? వైరుద్యాల్ని వదిలి సర్దుకుపోయారా..? లేక తేనేపూసిన కత్తిలా అదును చూసి వేటేసే ప్రమాదముందా..? ఇందులో ఏది నిజం..! ఏది అబద్దం..!! ఎవర్ని నమ్మాలి..!!! అనేది ఆయా పార్టీల పొ లిటికల్ సర్కిల్‌లో జరుగుతున్న అంతర్మథనం. పార్టీల్లో అసమ్మతి గళం వినిపిస్తూ బేరసారాలు న డుపుతున్నారు. పొద్దునో శిబిరంలో.. రాత్రో శిబిరంలో కనిపిస్తుం డంతో ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటున్నా రనే స్పష్టత రావట్లేదంటున్నారు. కలిసి పని చేస్తామని కాంగ్రెస్ రెబల్స్ చేతులు కలపగా.. బీజేపీ కమలం రేకలు రాలుతున్నాయి. గులాబీలో అలకలు, బుజ్జగింపులున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ తరువాత ఎవరు ఏ వైపో స్పష్టత రావచ్చంటున్నారు.

కంపెనీల్లోనే కాదు.. అసెంబ్లీలోనూ

ఎర్రజెండా ఎగరాలి

- కష్టాలు, కనీస వేతనాలు పట్టని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపోళ్లు
- ఓటు సరుకు కాదు.. ఓ ఆయుధం
- కార్మికుల పక్షపాతి సీపీఐఎంను గెలిపించండి
- ఇస్నాపూర్ సభలో చుక్కరాములు పిలుపు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆయా కంపెనీల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ వాళ్లు చేయలేని పనుల్ని చేస్తున్న సీపీఐఎంను గెలిపిస్తున్న కార్మికులు శాసన సభలోనూ ఎందుకు ఎర్రజెండాల్ని ఎగరేయకూడదని సీపీఐఎం చుక్క రాములు అన్నారు. కంపెనీల్లోనూ కాదు నివాస ప్రాంతాల్లోనూ ఎర్రజెండాల్ని ఎత్తి సీపీఐఎం అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. మంగళవారం ఇస్నాపూర్ చౌరస్తాలో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్యుడు సైతం ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు వీలుగా కల్పించిన ఓటు హక్కు అందరికీ సమానమేన్నారు. ఓటు అనేది సరుకు కాదని అది సమాజం దశ-దిశను మార్చే ఆయుధమన్నారు. పాలక పార్టీలు ధన రాజకీయాలు చేస్తూ ఓటును సరుకుగా మార్చాయని విమర్శించారు. పటాన్‌చెరులో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పదేళ్లుగా ఎమ్మెల్యేగా మిగతా 2లో

ఓటరు స్లిప్స్ అందేలా చర్యలు చేపట్టాలి

- పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఏర్పాటు పూర్తిచేయాలి
- సీవిజల్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

నవతెలంగాణ - మెదక్

ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా ఖచ్చితమైన కార్యాచరణ జిల్లాలో అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. మంగళవారం సీఈఓ కార్యాలయం హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మెదక్ జిల్లా నుంచి మిగతా 2లో



ఆ ముగ్గురూ.. ఒక గూటి పక్షులే..

- నాడు ఒకేపార్టీ.. నేడు ప్రత్యర్థులు
- ఆసక్తికరం.. మెదక్ రాజకీయం



నవతెలంగాణ - మెదక్

రాజకీయాల్లో మెదక్ నియోజకవర్గ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. నిన్న మొన్నటి వరకు ఒకే పార్టీలో ఉన్న నేతలు నేడు ప్రత్యర్థులుగా బరిలో నిలిచారు. గులాబీ గూటిలో సుదీర్ఘకాలం పని చేసిన ఆ ముగ్గురూ.. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా తలపడనుండటంతో పోరు రసవత్తరంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ చదరంగంలో సమీకరణలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. ఆయా పార్టీలు, నేతల ఎత్తుకు పై ఎత్తులు, వ్యూహ ప్రతివ్యూహాలు, ఆలోచన విధానంలో మార్పు చేర్పుల వంటివి సహజం. మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోనూ ఇలాంటి పరిస్థితులే కొనసాగుతున్నాయి. మెదక్ ఎమ్మెల్యే రేసులో బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా మైనంపల్లి రోహిత్‌రావు, మిగతా 2లో

విరాళం అందజేత



నవ తెలంగాణ - పటాన్ చెరు

కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చట్టసభలో గుంతెత్తి చాటే విధంగా సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్‌కు మద్దతుగా కిర్బీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల విరాళం అందజేశారు. సీపీఎం ఎమ్మెల్యే మిగతా 2లో

రేపు సీఎం రాక



నవతెలంగాణ నర్సాపూర్

సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 16న ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సాపూర్ వస్తున్నారు. నర్సాపూర్ పట్టణంలోని వెల్దుర్తి మార్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నందున మంగళవారం మిగతా 2లో

అసమ్మతి.. ఐక్యత

(మొదటి పేజీ తరువాయి)

లేదు. ఇద్దరు కలిసి ప్రచారం చేసినా అనుకూలత కంటే ప్రతికూలతే అవుతుందంటున్నారు. ఇక నారాయణఖేడ్‌లో టికెట్ వచ్చి చేజారిన సురేష్ షెట్కర్ రాజీకొచ్చారు. తనకిచ్చిన బీఫాంను అసమ్మతి నేత సంజీవరెడ్డికి అప్పజెప్పారు. ఆ ఇద్దరు నాయకులు ఐక్యతారాగం వినిపించినా రెండు కుటుంబాల మధ్య ఉన్న రాజకీయ వైరం తగ్గదనే అభిప్రాయమే ఉంది. దుబ్బాకలోనూ చెరకు శ్రీనివాసరెడ్డికి టికెట్ రాని ఇతర నాయకులు సహకరిస్తున్నప్పటికీ ఓట్లు వేయించే వరకు వెళ్తుందా లేదా అనే చర్చ నడుస్తోంది. సంగారెడ్డిలోనూ జగ్గారెడ్డికి వ్యతిరేకంగా నామినేషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు సహకరిస్తారా..? చూడాలి. మెదక్‌లోనూ రోహిత్‌రావు వెంట కాంగ్రెసోళ్ల కంటే బీఆర్ఎస్ వాళ్లే ఎక్కువగా ఉన్నారు. వాళ్లల్లో కొందరు బీఆర్ఎస్ శిబిరంలోకి వెళ్తున్నారు. హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రావణ్‌రెడ్డి సహకారం ఏ మేరకు ఉంటుందో చూడాలి. బీఆర్ఎస్‌లో అలక బూనిన నాయకుల బుజ్జగింపులు సాగుతున్నాయి. జహీరాబాద్‌లో మాణిక్యరావు, ఎర్రోళ్ల శ్రీనివాస్ అనుచరులు కలిసిపోతున్నారు. నర్సాపూర్ టికెట్ రాని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సునీతాలక్ష్మారెడ్డితో కలిసి నడుస్తున్నారు. ఆ ఇద్దరు నేతలు అర్థం చేసుకున్నా కింది స్థాయిలో దశాబ్దకాలంగా వైరుధ్యంతో ఉన్న క్యాడర్ కలిస్తుందా అంటున్నారు. బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి నాయక్‌కు నచ్చజెప్పి విరమింప చేస్తున్నారు. సంగారెడ్డిలోనూ టికెట్ రాని పట్నం మాణిక్యం చింత ప్రభాకర్‌తో కలిసి పనిచేస్తున్నారు. మెదక్‌లోనూ అసమ్మతి నాయకుల్ని బుజ్జగించారు. వాళ్లల్లో కొందరు అనుమానంగా ఉంటున్నారనే చర్చ ఉంది. కాంగ్రెస్, బీజేపీలోని అసమ్మతి నాయకుల్ని మచ్చిక చేసుకుంటున్నారు. బీజేపీలో టికెట్లు రాని వాళ్లు అసమ్మతి గళం విప్పారు. సంగారెడ్డి టికెట్ ఇచ్చి నిరాకరించడంతో దేశ్‌పాండే రోడ్డెక్కి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిపై మండిపడ్డారు. ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. టికెట్ అమ్ముకున్నారని ఆరోపించారు. తీరా బండి సంజయ్ బుజ్జగించడంతో బీజేపీలో ఉన్నారు. ఆయన పులిమామిడి రాజుకు సహకరిస్తారా అనేది అనుమానమే. నర్సాపూర్‌లో మురళీయాదవ్ పట్ల వ్యతిరేకత ఉన్న పలువురు నాయకులు రాజీనామా చేశారు. పటాన్‌చెరు, జహీరాబాద్, ఆందోల్‌లోనూ అసమ్మతి తీవ్రంగా ఉంది. వీళ్లంతా పార్టీ వీడి పక్క పార్టీలో చేరుతున్నారు.

అసెంబ్లీలోనూ ఎర్రజెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండి ఏనాడైనా కార్మికుల పక్షాన మాట్లాడిండా అని ప్రశ్నించారు. కంపెనీలకు వత్తాసు పలికి దందాలు, చందాలు చేసుకోవడం తప్ప కార్మికులు చేసిందేమీలేదన్నారు. బీజేపీ అభ్యర్థి సైతం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజలకు చేసిందేమీలేదన్నారు. కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థులు సైతం భూ దందాలతో డబ్బులు దండుకోవడం తప్ప శ్రామికులు, కార్మికుల కోసం పనిచేసిందిలేదన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తున్న మల్లికార్జున్‌ను గెలిపించుకోవడం ద్వారా కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గం సమగ్రాభివృద్ధిని సాధిస్తుందన్నారు. సీపీఐఎం అభ్యర్థి మల్లికార్జున్ మాట్లాడుతూ ధరలు పెంచి పన్నుల భారాలు మోపిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ డబ్బుల్నే ప్రజలకు పంచి గెలవాలని చూస్తున్నారన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ఫండ్ కింద చేసిన అభివృద్ధి వట్టి డొల్ల అన్నారు. వలస కార్మికుల పిల్లలు మాతృభాషలో చదివేందుకు ఒక్క స్కూల్ పెట్టలేదన్నారు. కనీసం ఉర్దు స్కూల్ కూడా లేదన్నారు. రెండు పూటల షిఫ్ట్ పద్ధతిలో విద్యార్థులు కళాశాలలో చదువుకోవాల్సి వస్తుందన్నారు. కార్మికులు, ప్రజల గురించి ఎమ్మెల్యే ఏ నాడైనా అసెంబ్లీలో మాట్లాడిందిలేదన్నారు. చెరువల్ని కబ్జా చేసి కుంటలు చేసింది బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపోళ్లు కాదా అని ప్రశ్నించారు. డబ్బులు ఖర్చు చేయకుండా ప్రజల ఆమోదంతో గెలిచే దమ్ము ఇతర పార్టీలకు ఉందా అని ప్రశ్నించారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. కార్మికుడిగా కష్టాలు తెలిసినోడిగా మీ ముందుకొచ్చానన్నారు. ఈ సభకు కె.రాజయ్య అధ్యక్షత వహించగా బీరం మల్లేశం, పాండురంగారెడ్డి, రాజారెడ్డి, వీఎస్‌రాజు, నాగేశ్వర్‌రావు, అనంతరావు, సంతోష్‌కుమార్‌గౌడ్, నాగప్రసాద్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విరాళం అందజేత

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి మల్లికార్జున్ గెలుపును కాంక్షిస్తూ మంగళవారం మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభలో ఈ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కిర్బీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రాజయ్య మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడుతున్న సీపీఎంను ఆదరించి అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరారు. కిర్బీ యూనియన్ జనరల్ సెక్రెటరీ విఎస్ రాజు, నాయకులు నాగప్రసాద్, మల్లేశం, తలారి శ్రీనివాస్, శంకర్, లకాన్, విట్టల్, సోమన్న, జైపాల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రేపు సీఎం రాక

(మొదటి పేజీ తరువాయి)

సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, శ్రీధర్ గుప్తా ,నాయకులు జ్ఞానేశ్వర్, మల్లేష్ యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఆ ముగ్గురూ.. ఒక గూటి పక్షులే..

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ అభ్యర్థిగా పంజా విజయ్ కుమార్ పోటీ పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు రెండు నెలల ముందు వరకు గులాబీ పార్టీలో పని చేసి, పదవుల్లో ఉన్న నేతలే ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలవడం హాట్ టాపిక్‌గా మారింది. మెదక్ రాజకీయాల్లో సమీకరణలు ఒక్కసారిగా మారిపోయాయి. ఎన్నికల నోటిఫికేషన్, అభ్యర్థుల ఖరారుకు నెల రోజుల ముందు నుంచే మెదక్ రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్ రెడ్డి, నిజాంపేట బీఆర్ఎస్ జెడ్పీటీసీ సభ్యుడిగా పంజా విజయ్‌కుమార్, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మైనంపల్లి హన్మంతరావు కొనసాగారు. మైనంపల్లి కుమారుడు రోహిత్‌రావు సైతం బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నుంచి పద్మాదేవేందర్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, బీజేపీ నుంచి తాళ్ళపల్లి రాజశేఖర్, గడ్డం శ్రీనివాస్, నందు జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి శశిధర్ రెడ్డి, కంటారెడ్డి తిరుపతి రెడ్డి, సుప్రభాత రావు, మ్యాడం బాలకృష్ణ వంటి పలువురు సీనియర్లు ఆయా పార్టీల గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్తులుగా పోటీ చేయాలని ఆశించారు. అందుకు అనుగుణంగానే పార్టీకి విధేయులుగా పనిచేశారు. అప్పటి వరకు బాగానే ఉన్న పరిస్థితులన్నీ మైనంపల్లి యూటర్న్‌తో రాజకీయ పరిణామాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్ మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఈసారి ఎన్నికల్లో తనతో పాటు కొడుకు రోహిత్ కోసం మెదక్ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి భంగపడిన విషయం తెలిసిందే. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ టిక్కెట్ రోహిత్‌కు కేటాయించకుండా సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మకు కేటాయించడంతో అసంతృప్తి గురైన మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అధిష్టానం మల్కాజిగిరి, మెదక్ టిక్కెట్లను తండ్రీ కొడుకులకు కేటాయించింది. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థిగా రోహిత్‌ను ఆ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. అదేవిధంగా నిజాంపేట్ జెడ్పీటీసీ సభ్యులు పంజా విజయ్ కుమార్ బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఎంతో సన్నిహితంగా మెదిలిన పంజా విజయ్ కొంతకాలంగా అసంతృప్తి గురయ్యారు. ఎన్నికల సమయం సమీపించడంతో నోటిఫికేషన్‌కు రెండు నెలల ముందు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో పంజా చేరారు. ఆ పార్టీ అధిష్టానం అనూహ్యంగా మెదక్ బీజేపీ అభ్యర్థిగా పంజా విజయ్ కుమార్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, బీజేపీల్లో చేరిన అనతికాలంలోనే సీనియర్లను కాదని అధిష్టానాలు రోహిత్‌కు, విజయ్ కుమార్‌లకు టిక్కెట్లు కేటాయించాయి. ఎన్నికల ముందు వరకు గులాబీ పార్టీలో పని చేసిన నేతలు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలవడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మ, కాంగ్రెస్ అభ్యర్థిగా రోహిత్, బీజేపీ అభ్యర్థిగా పంజా విజయ్‌కుమార్ తలపడనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఒకరిపై మరొకరు సెటైర్లు వేసుకుంటూ ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ఆయా పార్టీల మ్యానిఫెస్టోలను ప్రజలకు వివరిస్తూ ప్రజాదరణ పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ ముగ్గురిలో ప్రజాశీస్సులు ఎవరికి దక్కేనో వేచి చూడాల్సిందే.

ఓటరు స్లిప్పు అందేలా చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్దం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలన్నారు. బిఎల్‌ఏ లను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పై ప్రతి రోజు నివేదికలు సమర్పించాలని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్ కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సి విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని, సి విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల, కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జిల్లాలోని 034-మెదక్, 037 నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ముద్రణ జరిగిందని, పంపిణికి ఏర్పాటు చేయడం జరిగింతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈడీఎం సందీప్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీపీఎం నుంచి ఆర్.శ్రీనివాస్ బహిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

పార్టీ విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస్‌ను సీపీఎం నుంచి బహిష్కరించినట్లు పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజు ప్రకటించారు. అతనికి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆర్.శ్రీనివాస్‌కు గతంలో పటాన్చెరు నుంచి ఎమ్మెల్యే, జెడ్పీటీసీగా పోటీ చేయించి పార్టీ అనేక అవకాశాలు ఇచ్చిందన్నారు. పార్టీకి నమ్మక ద్రోహం చేసిన అతన్ని పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు.

ఒట్టేసి చెప్పమ్మా ఓటు కాంగ్రెస్కేన

నవ తెలంగాణ టేక్మాల్

అమ్మ ఒట్టేసి చెప్పు నీ ఓటు కాంగ్రెస్కే నా అంటూ అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ నరసింహ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండల పరిధిలోని చెరువు ముందర తండాలో ప్రచారాన్ని నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థులను ఓటు అడిగాడు. కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న పార్టీ అని ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం సూరంపల్లి, కమ్మరి కథ, వేల్పుగొండ, ఎల్లుపేట గ్రామాలలో పర్యటించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, యువజన సంఘం అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, నాయకులు, మాన్ కిషన్, రాజా గౌడ్, విద్యాసాగర్, అంజయ్య, రవి, కడుపు వెంకయ్య, సత్యనారాయణ మల్లారెడ్డి, భక్తుల కిషోర్, అనిల్, వరాల బిక్షపతి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవ తెలంగాణ చిలిపిచెడ్

మండల కేంద్రం చిలిపిచెడ్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు వార్డు మెంబర్లు నర్సింహగౌడ్, ఉడుతల శ్రీకాంత్,గొట్టం సంతోష అర్జున్, కొన్యాల యాదగిరి ముదిరాజ్,ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్,జూల వెంకటేశం, చిట్కుల కృష్ణ, పోతుగంటి సుధాకర్, కిష్టాగౌడ్‌తో పాటు 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి చిలుముల శేషసాయిరెడ్డి, అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు. అనంతరం నవ తెలంగాణతో శేష సాయి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని కార్యకర్తలే కాంగ్రెస్ కు శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పాండరి, శ్రీనివాస్ రెడ్డి, తార విష్ణు వర్ధన్ రెడ్డి, మురళి భుజంగం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇందిరమ్మ రాజ్యం

నవతెలంగాణ హవేలీ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణలో అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగపూర్, సుల్తాన్‌పూర్, మదుల్వాయి, ముత్తాయికోట, కుచన్ పల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ 6 గ్యారంటీల పథకాలు అమలు చేస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిద్దిపేట తరహా మెదక్ అభివృద్ధి జరగలేదని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్దాలు చెప్పి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. సిద్దిపేటతో పోల్చుకుంటే మెదక్ అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించిన ప్రజలు మోసపోయారని, ఈసారి ప్రజలు మోసపోకుండా ఆలోచించి ఇచ్చిన మాట తప్పని చేతి గుర్తు కు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి గౌడ్, వంశీ, సతీష్, రాము, పరశురాం గౌడ్, సిరిమల్లె శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే న్యాయం

నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ.వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు జడ్పిటిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్,మండల ఇంచార్జ్ ఇట్టబోయిన కనకచంద్రం,గ్రామ శాఖ అధ్యక్షులు గుండెగోని మల్లేశం, మాజీ ఎంపిటిసి వేల్పుల యాదగిరి,నాయకులు వంగపల్లి యాదగిరి,అల్ల పరిపూర్ణం,ఆలేటి ఆంజనేయులు, వంగపల్లి నరసింహులు,వంగపల్లి నారాయణ,మీసా మల్లయ్య,బొడ్డు రాములు,కొండ జనార్ధన్,నారదసు శ్రీకర్,చెన్నూరి సమ్మయ్య,గంపల నారాయణ,సత్తయ్య, బత్తిని నరేందర్,ఏల కుమార్,మల్లిగారి సిద్దయ్య,బోడ పట్ల చంద్రయ్య,కృపయ్య,వేల్పుల ప్రకాశం,వేల్పుల రవి,చెట్కూరి శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు .

డీఎస్పీతోనే బహుజన రాజ్యం సాధ్యం

నవ తెలంగాణ- దుబ్బాక

డీఎస్పీ(ధర్మ సమాజ్ పార్టీ)తోనే బహుజన రాజ్యం సాధ్యమని ఆ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వెంకట ప్రసన్న అన్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీలకు గౌరవం, సమన్యాయం ధర్మ సమాజ్ పార్టీతో మాత్రమే దక్కుతుందన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డు,మండల పరిధిలోని పెద్దగుండవెల్లి,రాజక్కపేట గ్రామాల్లో ఆమె ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు.టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.డీఎస్ పీ నాయకులు అనిల్,చందు,కనకరాజు,సాయి,ప్రశాంత్,నందు,మహేష్ ,పలువురున్నారు.

ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-గజ్వేల్

అమూల్యమైన ఓటు ద్వారా ప్రభుత్వంకు బుద్ధి చెప్పాలని జనసమితి జిల్లా నాయకులు స్వామి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్‌లో తొమ్మిది సంవత్సరాల్లో ఇప్పటివరకు చేసిందేమి లేదని, గజ్వేల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చవ్వలేదని, రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. గ్రూప్1, గ్రూప్ 2 నోటిఫికేషన్ వేసినట్టే వేసీ కేసుల ద్వారా పేపర్ లీకేజ్ అంటూ ఆపేశారని నిరుద్యోగులు ఆలోచన చేయాలన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 15 నవంబర్ 2023 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ - నార్సింగి

మండల పరిధిలో శనివారం మూసివున్న అంగన్వాడీ కేంద్రాలపై నవతెలంగాణ లో 'అంగన్వాడీలకు తాళం' అనే శీర్షికన వచ్చిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. మంగళవారం అంగన్వాడీ సీడీపీఓ స్వరూప పెద్ద తండా, వల్లభాపూర్ లలోని అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్లు మాధవి, షైనీలతో కలిసి సందర్శించారు. అంగన్వాడీ టీచర్లపై వచ్చిన కథనానికి స్థానిక పంచాయతీ కార్యదర్శులు, స్థానిక మహిళల, విలేకరుల సమక్షంలో విచారించి అంగన్వాడీ టీచర్లకు మెమో జారీ చేశారు. అన్ని కేంద్రాల వారు విధులను సక్రమంగా నిర్వర్తించాలని, అలసత్వం ప్రదర్శిస్తే ఇంకా కఠిన చర్యలు తీసుకుంటామని స్వరూప హెచ్చరించారు. తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద తాండా, వల్లభాపూర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపు కోసం బైక్ మెకానిక్‌ల ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ - మెదక్

మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మదేవేందర్‌రెడ్డిని గెలిపించేందుకు ద్విచక్ర వాహనాల మెకానిక్‌ల సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసి రూ.5 వేల విరాళం అందజేశారు. పట్టణ శివారులో మెకానిక్ ల భవన నిర్మాణం కోసం 5 గుంటల స్థలం ఇచ్చిన పద్మాదేవేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. మెదక్ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డితో మెదక్ టౌన్ టూ వీలర్ బైక్ మెకానిక్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులు గాండ్ల బాలరాజ్, మెదక్ పట్టణ టూ వీలర్ అధ్యక్షులు బాలకృష్ణ సమావేశమయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, బైక్ మెకానిక్ లు రవి, లక్ష్మణ్, రాజిరెడ్డి, సందీప్, శేఖర్, భూపాల్, మురళి, మధు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ - కొల్చారం

మండల పరిధిలోని యెనగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుమారు 50 మంది మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రెడ్డిపల్లి సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్హాల్లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, నాయకులు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కిట్టు పంచిపెట్టు.. ఓటు ఒడిసి పట్టు



నవతెలంగాణ-ఖీ;క్జో: కేణిఆ్ ఖుట్టు పంచి పెట్టు..్టు డిణి పట్టు బీఆ్రావీణు దూర్టీ జుుండల ఖ్బాయు నాజీకులు ఫ్రచాాం ఎపట్టారు. జుంగళ్ళొూం జుండల పరిద్దోని చ్న్హదు తండు, లక్ష్ముణ్ తండాల్లో ఫ్రచాారాన్ని నిర్వహించాారు.ఖ్బూంచ్ ఫ్రజాణి ఖుూర్, జుండల ట్రుబాాఖీణు దూర్టీ చీఢ్మేకులు ఖీకుఖిల మీఖ్పు, టీఆాఖీణు జుండల ఫ్రచీకూ కాార్యధరిత చీచినాఖి కుజుూర్ పూరిఖి ఖ్బూంచ్ ఖ్తాతా చ్న్హదుఖోఖ్ రెడ్డి, వీఎపీటీఖీ ఫ్రూహన్, నాజీకులు ఖీఖ్యూ ఖ్యూ ఉత్య గడ్, చ్న్హదు తండ్లో కేణిఆ్ ఖుట్టు చూపిణుఖ్ఖి ట్లు చీదుగుతూన్న నాయకులు.

ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయండి

- **బీఆర్ఎస్ అభ్యర్థి పద్మ**

నవతెలంగాణ - మెదక్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చి మైదానంలో సభ ఏర్పాట్లను ఆ పార్టీ శ్రేణులు పూర్తి చేశారు. సీఎం కేసీఆర్ బుధవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రాంగణానికి చేరుకొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని తెలిపారు.



తెలంగాణలో దొరలపాలనే...

- **కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు నిద్రపోను**
- **డిసెంబర్ 3 తర్వాత కల్వకుంట్ల కుటుంబం పారిపోతది**
- **మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



నవతెలంగాణ - మెదక్: దేశానికి ప్రజాస్వామ్యం వచ్చినా తెలంగాణలో మాత్రం దొరల పాలనే నడుస్తోందని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు నిద్రపోనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్స్‌లో మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ రమాకాంత్‌తో పాటు 200 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువతకు మైనంపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ తన ఇంట్లో ఐటీరైడ్ జరుగుతుందనే సమాచారం వచ్చిందని, ఐటీరైడ్స్‌కు భయపడే వ్యక్తిని కాదని తెలిపారు. తాతల కాలం నుంచి మంచి ఆస్తులు ఉన్న కుటుంబం తమదన్నారు. అక్రమంగా సంపాదించింది ఏమీలేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేటీఆర్, హరీశ్‌రావు ఇళ్లల్లో ఐటి సోదాలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే తన టార్గెట్ అని, పైసలు ఎక్కువై మదం పట్టిన కేసీఆర్ సర్కార్ ను గద్దె దింపే వరకు నిద్రపోను అని తెలి పారు. కాంగ్రెస్‌ను ఓడగొట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ చేయ డం సరికాదన్నారు. ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు డబ్బులతో రాజకీ యం చేస్తూ కాంగ్రెస్ నేత లను కొంటు న్నారని విమ ర్శించారు. ఎమ్మెల్యే ప ద్మ 20 ఎక రాల ప్రభుత్వ భూ మిని కబ్జా చేశారని, మి గితా వివ రాలు బయ ట కు తీస్తు న్నామని, అవి నీతికి పాల్పడిన నాయ కులను జైలుకు పంపే వం 'కు ఊరు కొనని తెలి పారు. ఔట ర్ రింగ్ రో డ్డు ఉంటే ఇటీవల జరి గిన ప్రమాదంలో ఇద్దరు పిల్లలు బతి కేవా ళ్లని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫె స్టోను కాపీ కొడుతూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు నమ్మరని వెల్లడించారు. డిసెంబర్ 3 తర్వాత కేసీఆర్ పవర్ పోవడం ఖాయమని, ఆ వెంటనే కల్వకుంట్ల కుటుంబం అన్నీ సర్దుకొని పారిపోతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తామని, కాంగ్రెస్‌కు ఓటేసి రోహిత్ గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. జీవన్ రావు, అరుణార్తి రమణ, సుభాష్ చంద్రబోస్, రాజేందర్ రెడ్డి, మాణిక్యం, సంపత్, శివ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీలో కూలీల సంఖ్యను పెంచాలి

- **మెదక్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్**



నవతెలంగాణ-టేక్మాల్

జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఎంపీపీ సమావేశ మందిరంలో అల్లాదుర్గం టేక్మాల్ మండలాల ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో వలస కూలీలు నివారించాలంటే కూలీల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి లపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలు, ఉపాధి హామీకి వస్తున్న కూలీల ఆధార్ సీడింగ్ తప్పకుండా చేయాలని చెప్పారు. ఉపాధి హామీలో గతంలో పెండింగ్ ఉన్న కూలీల డబ్బులు వెంటనే వారి ఖాతాలలో జమ అయ్యేలా చూడాలని చెప్పారు. గ్రామ గ్రామాన నర్సరీలలో మొక్కలను పెంచాలని, ప్రతి గ్రామంలో నర్సరీలు పనిచేసేలా చూడాల్సిన బాధ్యత టెక్నికల్ అసిస్టెంట్ల పైన ఉందన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేస్తే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, ఏపీ ఓ , పాలు క్షేత్ర సహాయకులు, మోహన్, అశోక్, మోతిలాల్, శ్రీనివాస్, అంజయ్య, బీరప్ప, రాము, తదితరులున్నారు.

నర్సాపూర్‌లో బీజేపీకి భారీ షాక్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన 231 మంది ముఖ్య నాయకులతోపాటు కార్యకర్తలు మంగళవారం బీజేపీకి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను అధిష్టానానికి పంపనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ టౌన్ ఇన్చార్జి బాల్ రెడ్డి, శివంపేట అధ్యక్షులు నల్ల రవి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం నాయకులపై కార్యకర్తలపై నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నందున మనస్తాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉండగా అందులో 80 స్థానాలను పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి సిద్ధాంతాలు తెలియని వారికి పార్టీ టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తన ఇష్టానుసారంగా వివరిస్తూ పార్టీకి అనుభవం లేని ఆయనకు నచ్చిన వ్యక్తులకు టిక్కెట్లు ఇప్పించారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీని నామరూపాలు లేకుండా బొంద పెట్టడానికి కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. నర్సాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానం నుంచి బిజెపి పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి మురళి యాదవ్‌కు టికెట్ ఇచ్చే వ్యవహారంలో స్థానిక నాయకులను, కార్యకర్తలను సంప్రదించకుండా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. టికెట్ కేటాయించి 23 రోజులు గడుస్తున్నా నర్సాపూర్ నియోజకవర్గంలోని బీజేపీ సీనియర్ నాయకులను కార్యకర్తలను కలవకుండా మురళీధర్ యాదవ్ ప్రచారం చేసుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు శ్రీశైలం, శ్యామ గౌడ్, అశోక్ మానేయ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

నవతెలంగాణ-మెదక్



బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని 6,7,8,9,26 వార్డుల్లో పద్మాదేవేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐరన్ షాపులో బట్టలు ఇస్త్రీ చేసి, హోటల్ లో ఛాయ్ పోసి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వానికే పట్టం కట్టనున్నారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈనెల 15వ తేదీన పట్టణంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారని, సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరానున్నారని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, కౌన్సిలర్లు రాగి వనజ, శమున్నీసా బేగం, జయశ్రీ, మేడి కళ్యాణి, యశోద, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, బిఆర్ఎస్ నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, అంజద్, దుర్గాప్రసాద్, మధుసుదన్ రావు, సాదిక్ ఉన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వెల్దుర్తి: మాసాయిపేట మండలం రామంత పూర్ తండా మండల ప్రజాపరిషత్ పాఠశాలలో మంగళ వారం ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఎంపీపీ ఎస్ తండా పాఠశాల యందు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరప డం జరిగిందన్నారు. విద్యార్థులు హాల్లాదకరంగా ఆనందదా యకంగా బాల బాలికలు ఆటపాటలతో కేరింతల మధ్య సంతోషంగా జరిగింది. ఆట పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు అందజేసిన బహుమతులను విద్యా ర్థులకు అందజేయడం జరిగింది అన్నారు. ఆటపాటలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు అందజేసిన బహుమతులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నవీన్ కుమార్ జీఎంఆర్ విద్యా వలంటీర్ శాంతి పాల్గొన్నారు.

మూడు నామినేషన్లు ఉపసహరణ

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి 16 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా మంగళవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు గాలి అనిల్ కుమార్, లకావత్ రమేష్ నాయక్,యుగ తులసి పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ లు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మొద్దు

నవతెలంగాణ-మర్కుక్



కాంగ్రెస్, బీజేపీల నాయకుల మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్జుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండపాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీ, ఇందిరానగర్ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్‌కు మద్దతుగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరును కలిసి కారుగుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ ఎర్రవల్లి బాలరాజు, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీష్ సింగ్, బాపురెడ్డి, స్వామి, కరుణాకర్, పరుశరాములు, మల్లేశం తదితరులున్నారు.

గజ్వేల్ బరిలో నేషనల్ నవక్రాంతి పార్టీ అభ్యర్థి ఇంద్రగౌడ్

నవతెలంగాణ-గజ్వేల్



నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన యువజన నాయకుడు ఇంద్ర గౌడ్ బరిలో నిలిచారు. మర్కుక్ మండల యువజన అధ్యక్షునిగా విధులు నిర్వహించి వివిధ గ్రామాల్లో స్వేచ్ఛ భారత్ నిర్వహించి మంచి గుర్తింపు తెచ్చుకుని యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న తనను నమ్మి అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. తన మీద నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం కోసం బీఫాం ఇచ్చిన నేషనల్ నవక్రాంతి జాతీయ అధ్యక్షులు కె. శ్రీనివాస్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ ఆరోపణలు అవాస్తవం

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి

నవతెలంగాణ- సిద్దిపేట



సిద్దిపేట చిల్డ్రన్ పార్క్ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ నేతల తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట చిల్డ్రన్ పార్క్ కబ్జాకు గురైనట్టు తాము పత్రికలో చూశామని, ఇందులో బీఆర్ఎస్ నేతలు, మున్సిపల్ చైర్మన్, తన హస్తముందని కొందరు కాంగ్రెస్ నేతలు పని గట్టుకొని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల వేళ బీఆర్ఎస్ గెలుపును జీర్ణించుకోలేక ఇలాంటి నిరాధార విమర్శలు చేయడం కాంగ్రెస్ దిగజారుడుకు నిదర్శనమన్నారు. చిల్డ్రన్ పార్క్ విషయంలో ఎవరు అక్రమాలకు పాల్పడిన, వారి వెనుక ఎంతటి వారున్న ఉపేక్షించేది లేదని, తాము కూడా ఈ విషయం పై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామన్నారు. కావాలని తనపై, మున్సిపల్ చైర్మన్ పై బురద జల్లే ప్రయత్నాన్ని ఇక నైన కాంగ్రెస్ నేతలు మానుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పార్టీ పై ఎన్ని ఆరోపణలు చేసిన ప్రజా ఆశీర్వాదం తో మంత్రి హరీశ్ రావు లక్షన్నర మెజారిటీ తో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా దళిత, గిరిజన నేతల ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి తెలంగాణ మాల మహానాడు, దళిత, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కరికె శ్రీనివాస్, వనం రమేష్, ర్యాకం శ్రీరాములు మద్దతు తెలిపారు. మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 6, 7 ,8 ,9 వార్డుల్లో కౌన్సిలర్లు దివిటి కనకయ్య ,దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామిలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, వెంకటస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, లోకని మల్లేశం, రాజు, స్వామి కమటం రవి, చౌడం జీవన్ పాల్గొన్నారు.

మన ఓట్లు మనమే వేసుకుందాం

- మన పాలన మనమే చేసుకుందాం

నవతెలంగాణ-గుమ్మడిదల



మన ఓట్లు మనమే వేసుకుందాం.. మన పాలన మనమే చేసుకుందాం అని నీలం మధు ముదిరాజ్ సతీమణి కవిత అన్నారు. మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి, ప్యారానగర్, నాగిరెడ్డిగూడెం, మంభాపూర్, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో బీఎస్పీ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తరపున ఆయన సతీమణి కవిత మంగళవారం ఎ న్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను నమ్ముకున్న ప్రతి పేదవాడి ముఖంలో సంతోషం చూడడం కోసం నీలం మధురాజకీయాల్లోకి ప్రవేశించారన్నారు. కాబట్టి ఏనుగు గుర్తుపై ఓటేసి ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంను గెలిపిస్తే ప్రజా సమస్యలపై పోరాడతా

- నియోజకవర్గం పోవడానికి పొన్నాల కారణం
- రెండుసార్లు గెలిపించిన రెవెన్యూ డివిజన్ ఇవ్వలే
- ఎమ్మెల్సీగా పల్లా జనగామకు చేసిందేమీ లేదు
- సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి







నవతెలంగాణ-కొమురవెల్లి

జామగామ ప్రజలు సీపీఎంను గెలిపిస్తే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుగా పోరాడతానని జనగామ నియోజకవర్గం సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం మర్రి ముచ్చాల, గౌరాయపల్లి, కొమురవెల్లి, రాంసాగర్ గ్రామాలలో సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండుసార్లు గెలిచిన ముత్తిరెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి భూ కబ్జాలే లక్ష్యంగా పనిచేశాడన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించలేని అసమర్ధుడిగా మిగిలిపోయాడన్నారు. ఈ పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి డివిజన్ ఎందుకు ఇవ్వలేదని, ఇప్పుడు మేమే రెవెన్యూ డివిజన్ తీసుకొస్తామంటూ ఓట్ల కోసం ప్రజలను మభ్య పెట్టే మాటలు బీఆర్ఎస్ అభ్యర్థి చెప్పుడం సిగ్గుచేటన్నారు. ఎనిమిదేళ్లుగా ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి దగ్గర 40 కోట్ల సిడిఎఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించలేదని, అలాంటి వ్యక్తి ఇప్పుడు ఏమి అభివృద్ధి చేస్తాడని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య డీలిమిటేషన్ కమిటీ సభ్యుడుగా ఉండి చేర్యాల నియోజకవర్గం పోవడానికి కారణమయ్యాడన్నారు. మళ్లీ ఇప్పుడు పార్టీ మారి కొత్త మాటలు చెబుతున్నాడన్నారు. చేర్యాల నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న కొమ్మూరి ప్రతాపరెడ్డి అభివృద్ధి చేయకుండా వ్యాపారాలు చేసుకున్నాడన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసి నిత్యావసరాల ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం పేదవాడి నడ్డి విరిచిందన్నారు. నియోజకవర్గం తెలియని వ్యక్తి బీజేపీ అభ్యర్థిగా వస్తున్నాడన్నారు. ధన బలంతో డబ్బు సంచులతో మూడు పార్టీల అభ్యర్థులు వచ్చి ఓట్లను కొనుగోలు చేసే కుట్ర చేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తులు మళ్లీ గెలిస్తే సొంత ప్రయోజనాలకే పాటు పడతారని, ప్రజా సమస్యలు పట్టించుకోరని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థిని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ కాముని గోపాలస్వామి, మండల కార్యదర్శి శెట్టి పల్లి సత్తిరెడ్డి, సర్పంచ్ లు చెరుకు రమణారెడ్డి, తాడూరు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి , సనాది భాస్కర్, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యురాలు అత్తిని శారద, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దాసరి ప్రశాంత్, చొప్పరి రవికుమార్ నాయకులు తేలు ఇస్తారీ, సురేందర్ రెడ్డి ,వరలక్ష్మి కృపాకర్, సార్ల యాదయ్య ,రవీందర్, తాడూరు మల్లేశం, నీల బిక్షపతి, భరత్ కుమార్, రాజు, నరేష్ బాలరాజు, దాసరి, బాలస్వామి, చక్రపాణి పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి కనకారెడ్డితో కలిసి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ సమస్యలపై పోరాటం నిర్వహించి పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు జనగామ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా అత్యంత వెనుకబాటుకు గురి చేశారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు వేసిందన్నారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తొమ్మిదిన్నర ఏళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజాధనాన్ని లూటి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, రైతు రుణమాఫీ లాంటి అనేక హామీలు ఏమాత్రం అమలు చేయలేదన్నారు. మళ్లీ అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేసి ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కేవలం ఓట్ల కోసమే వచ్చి ధన బలంతో ఓట్లు కొని గెలవాలని చూస్తున్నారని, అలాంటి వారికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, బూడిద గోపి, దాసరి ప్రశాంత్ చొప్పరి రవికుమార్, కొంగరి వెంకట మావో తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఏర్పాటు అనంతరమే కుల వృత్తులకు జీవం

నవతెలంగాణ-పటాన్‌చెరు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కుల వత్తులకు జీవం పోసిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని మున్నూరు కాపు సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు అందిస్తున్నామని పటాన్చెరు మున్నూరు కాపు సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కుల వత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అన్ని కులాల అభివద్ధికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ.. మున్నూరు కాపుల అభివద్ధికి ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్నూరు కాపుల సంక్షేమానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, అఫ్జల్, కౌన్సిలర్ కష్ణ, సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సత్యనారాయణ, ప్రతినిధులు సీతయ్య, బుచ్చయ్య, శ్రీనివాస్ భాషకి రాజు నల్లగండ్ల అశోక్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటెయ్యండి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



మన కండ్ల ముందు జరిగే అభివృద్ధికి ఓటేసి మంత్రి హరీశ్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బచ్చాయిపల్లి, పెద్ద లింగారెడ్డిపల్లి, రాఘవపూర్ గ్రామంలో హరీశ్‌రావుకు మద్దతుగా సూడా చైర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్, హరీశ్‌రావు సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఇది బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచ్‌లు ఉదయశ్రీ తిరుపతి, ఏర్వ రమేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ కనకరాజు పాల్గొన్నారు.

కార్మిక, ప్రజా హక్కుల కోసం అసెంబ్లీలో గళమెత్తుతా

- ఇస్నాపూర్ బహిరంగ సభలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్



నవతెలంగాణ-పటాన్‌చెరు: ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే.. కార్మిక, ప్రజా హక్కుల కోసం అసెంబ్లీలో గళమెత్తుతానని ఆ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్‌లో మల్లికార్జున్ గెలుపును కాంక్షిస్తూ మంగళవారం జరిగిన బహిరంగ సభకు సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం సాయిబాబా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరు నియోజకవర్గంలో కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను కార్మిక కుటుంబాలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడకుండా యాజమాన్యాల సేవలో తరించే అభ్యర్థులను ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్మికవర్గ హక్కులు సాధించాలంటే ఈ ప్రాంతంలో మన సమస్యలపై కొట్లాడే తత్వమున్న సీపీఐ(ఎం) అభ్యర్థినే గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, జిల్లా నాయకులు బి మల్లేశం, పటా న్చెరు ఏరియా నాయకులు నాగేశ్వరరావు, వాజిద్ అలీ, పాండు రంగారెడ్డి, వివిఎస్ రాజు, అనంతరావు, శాంత కుమార్, పోచయ్య, సంతోష్ కుమార్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, హరీనాథ్, మల్లేశం, తలారి శ్రీనివాస్, రాములు, ఏడుకొండలు పాల్గొన్నారు

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు నిద్రపోను

- దేశానికి ప్రజాస్వామ్యం వచ్చినా తెలంగాణలో దొరల పాలనే నడుస్తోంది
- ఐటి రైడ్ లకు భయపడే వ్యక్తిని కాదు
- డిసెంబర్ 3 తర్వాత పవర్ పోయి కల్వకుంట్ల కుటుంభం పారిపోతది
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-మెదక్



దేశానికి ప్రజాస్వామ్యం వచ్చినా తెలంగాణలో దొరల పాలనే నడుస్తోందని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు నిద్రపోనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వ్యాఖ్యానించారు. సోమవారం రాత్రి మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్స్ లో మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో బిజేపి యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు సందీప్ రమాకాంత్ తో పాటు పెద్ద ఎత్తున యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువతకు మైనంపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. తన ఇంట్లో ఐటి రైడ్ జరుగుతుందనే సమాచారం వచ్చిందని, ఐటి రైడ్ లకు భయపడే వ్యక్తిని కాదని తెలిపారు. తాతల కాలం నుంచి మంచి ఆస్తులు ఉన్న కుటుంభం తమది అని అక్రమంగా సంపాదించింది ఏమీలేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లల్లో ఐటి సోదాలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే తన టార్గెట్ అని, పైసలు ఎక్కువై మధం పట్టిన కేసీఆర్ సర్కార్ ను గద్దె దింపే వరకు నిద్రపోను అని తెలిపారు. కాంగ్రెస్ ను ఓడగొట్టెందుకు బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేయడం సరికాదని, డబ్బులతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ట్రబుల్స్ షుటర్ హరీశ్ రావు కాంగ్రెస్ నేతలను కొంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అయితే బాగుపడుతుంది మాత్రం కేసీఆర్ కుటుంబం అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పద్మ 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, మిగితా వివరాలు బయటకు తీస్తున్నామని, అవినీతికి పాల్పడిన నాయకులను జైలుకు పంపే వరకు ఊరుకోను అని తెలిపారు. కాంగ్రెస్ కు ఓటేసి రోహిత్ ను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవన్ రావు, అరునార్తి రమణ, సుభాష్ చంద్ర బోస్, రాజేందర్ రెడ్డి, మాణిక్యం, సంపత్, శివ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే అభివద్ధి సాధ్యం



నవతెలంగాణ-కొండాపూర్

కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి జగ్గారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్కాపూర్, కుదుబ్బాయిపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, తమ కుమారుడు భరత్ సాయిరెడ్డితో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 6 గ్యారెంటీలను గడపగడపకు వివరించారు. మనసాన్పల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ తనయుడు రామచంద్రరెడ్డితోపాటు పలువురు గ్రామస్తులు సుమారు 60 మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మల్లేపల్లి గ్రామ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వార్డు మెంబెర్‌లు, మాజీ ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయరావు మాజీ ఉపసర్పంచ్ రత్నయ్య తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు వై.ప్రభు, కొండాపూర్ ఎంపీటీసీ నరసింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎంపీపీ మనోజ్ రెడ్డి, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కప కుమార్, సర్పంచ్ మల్లారెడ్డి, ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్ అనిల్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,షాహీం, గ్రామ పార్టీ కార్యకర్తలుమండల నాయకులు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయానికి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల



బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం చేర్యాల పట్టణంలోని 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ కౌన్సిలర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్ గౌడ్, వార్డు యూత్ అధ్యక్షులు శనిగారి రాజు, శభాష్, ముజ్జు, మహేష్, నరసింహ, నందిని, వినయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

కురుమ సంఘం అధ్యక్షులుగా బండారి చిన్న ఎల్లం



నవతెలంగాణ-దుబ్బాక/ దుబ్బాక రూరల్

అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చౌదర్ పల్లి కురుమ సంఘం అధ్యక్షులుగా బండారి చిన్న ఎల్లం, ఉపాధ్యక్షునిగా రాగుల నాగరాజు,కోశాధికారిగా రాగుల కనకరాజు ఎన్నికైనట్లు గ్రామ సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చిన్న ఎల్లంను సర్పంచ్, ఉపసర్పంచ్ ఇస్తారి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు అచ్చంగారి రాజులు శాలువా కప్పి సన్మానించారు.

సెయింట్ ఆంథోనీస్‌లో బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనిస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ.సాల్మోన్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్‌రెడ్డిలు ముందుగా తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటం ఎదుట జ్యోతి ప్రజ్వలన చేశారు. చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారి చిరంజీవి సహస్ర స్వాగత నత్యగీతంతో సాంస్కతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గురుదేవులకు పాదాభి వందనం తెలిపారు. నెహ్రూ జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ.. ఆయనకు చిన్నారులంటే అమితమైన ప్రేమ ఉండేదని, ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండేవారన్నారు. అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ వ్యక్తికి ఆశ, ఆశయం, ఆశయంతో కూడిన ఆలోచన ఉంటే జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. చిన్నారులు నిర్వహించిన వివిధ సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ ఎంతో కనువిందు చేశాయి. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జన్మదిన వేడుకల సంబరాలను అంబరాన్నంటేలా జరిపారు.

ఘనంగా నేహ్రూ జయంతి వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొనసాగుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జగదేవపూర్



మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి, తిగుల్ నర్సాపూర్, చాట్లపల్లి, వట్టిపల్లి, బస్వాపూర్, మునిగడప, తిగుల్ గ్గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఇంచార్జ్ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ ప్రచారంలో పాల్గొన్నారు. ఎఫ్డిసి చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మండల ఇంచార్జ్ రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రచారంలో బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి బాలేశం గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, ఏఎంసి వైస్ డైరెక్టర్ యాదగిరి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, స్థానిక సర్పంచ్లు కుమార్, రజిత రమేష్, మమత ఇంద్రసేనా రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆప్షన్ ఎక్బల్, మాజీ సర్పంచ్ జగదేవపూర్ కర్ణాకర్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బాలరాజు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని వికాస్ హై స్కూల్, మిట్టపల్లి, గాంధీనగర్ అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా చిల్డ్రన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ హై స్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులు సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై మిగతా విద్యార్థులకు తరగతులను బోధించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదే విధంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో నెహ్రూ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి దీపాలతో అలంకరించారు. కార్యక్రమంలో వికాస్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధుమోహన్, రవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌తో దీక్షలకు తాత్కాలిక అంతరాయం

నవతెలంగాణ జగదేవపూర్



ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. తీగుల్ గ్రామాన్ని నూతన మండలంగా చేయాలని గత 471 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని ఏసీపీ రమేష్ సూచించారు. మంగళవారం ఏసీపీ రమేష్ ఎస్ఐ చంద్రమోహన్‌తో కలిసి గ్రామానికి చేరుకుని సర్పంచ్, మండల సాధన సమితి సభ్యులను సముదాయించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎలాంటి దీక్షలకు అనుమతి ఉండదన్నారు. అనవసరంగా కేసులు బుక్ అవుతాయన్నారు. దీక్షలను విరమించాలని కోరారు. దీంతో నిరాహార దీక్షలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని మండల సాధన సమితి సభ్యులు ప్రకటించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
6
బుధవారం | 15 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రజల పక్షాన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ

- ఫార్వర్డ్ బ్లాక్ జనగామ జిల్లా అధ్యక్షుడు పాకాల ఇసాక్



నవతెలంగాణ-మద్దూరు

పేదల పక్షాన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నిత్యం పని చేస్తుందని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు పాకాల ఇసాక్ అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో ధర్మారం గ్రామానికి చెందిన బొంగురం వెంకటేష్ రెడ్డి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమాల గడ్డపై ఉన్నటువంటి రైతులు బడుగు బలహీన వర్గాల ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు అనునిత్యం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల స్టూడెంట్ బ్లాక్ అధ్యక్షులు వెల్ది సాయికిరణ్ రెడ్డి,నాయకులు ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పట్టణం యువకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో 8, 9వ వార్డులకు చెందిన 50 మంది యువకులు నమిలికొండ రాజు, మాజీ కౌన్సిలర్ జమున-రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ చెన్నబోయిన దేవేందర్, నాయకులు బాలయ్య, గంగుల శ్రీనివాస్, గొర్ల దేవేందర్ ల ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలకు అండగా ఉండే బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు సమున్నత స్థానము కల్పిస్తామని సతీష్ కుమార్ భరోసానిచ్చారు.

బీఆర్ఎస్‌కే ఎమ్మార్పీఎస్‌టీఎస్ మద్దతు



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ పార్టీకే ఎమ్మార్పీఎస్‌టీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజవర్గం ఇంచార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్‌టీఎస్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో నంగునూరు మండల కేంద్రంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేర్యాల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేష్, మండల్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కిష్టయ్య, మండల ప్రచార కార్యదర్శి రాజనర్సు, యువజన మండల కన్వీనర్ కందికట్ల కిషన్, నాగిళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్ లు తెలిపారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ సోసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, సోసైటీ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు రాగుల సారయ్య, సంగు పురేందర్, వేముల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవ్ పూర్ వయోభారంతో మృతి చెందిన ఇరువురు వృద్ధుల రజక కుటుంబాలకు జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జగదేవ్ పూర్ మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో, మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఇటీవల వయోభారంతో మృతి చెందిన జూపల్లి బాలయ్య (95), బస్వరాజు పెద్ద నారాయణ (85) కుటుంబ సభ్యులను నూతనంగా గజ్వేల్ నియోజకవర్గస్థాయి రజక సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు పరామర్శించి రూ.5 వేల చొప్పున ఇరు మృతుల కుటుంబాల సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాదగిరి, జూపల్లి రాజశేఖర్, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య నాయకులు రాచమల్ల నర్సింలు, పాండు, జూపల్లి మహేందర్, భాస్కర్, ప్రశాంత్, దాచారం బిక్షపతి, బస్వరాజు ఏగొండ, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హుస్నాబాద్ సీఐ కిరణ్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండలం లోని మడద రాంపల్లి, ఉమ్మాపూర్, గ్రామాలలో హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్ కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు











నవతెలంగాణ-సిద్దిపేట: నేటి బాలలే రేపటి బావిభారత పౌరులుగా ఎదగాలని హెచ్ఎం విజయ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో చాచా నెహ్రూ జన్మదినం నిర్వహించారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. వివిధ పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గీతా, తిరుపతిరెడ్డి, వెంకట రమణ, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీదేవి, కాత్యాయిని, లతీఫ్, జ్యోత్స్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: విద్యార్థులు సృజనాత్మకత కూడిన విద్య అభ్యసించాలని మాదారం ప్రశాంత్, ముచ్చర్ల ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని కాన్గల్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు మాదారం ప్రశాంత్, ముచ్చర్ల ఆంజనేయులు పాఠశాలలో విద్యార్థులకు చిరు బహుమతితో బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: చిల్డ్రన్స్ డే సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని 11 వ అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ, భరత మాత వేశధారణాలతో పిల్లలు అలరించారు. ఆట,పాటలు నిర్వహించి అగన్వాడీ కేంద్రాలకు పిల్లలను అలవాటు చేయడం వల్ల వారికి క్రమశిక్షణ తో పాటు చక్కటి మేధస్సుతో కూడిన విద్య అలవడుతుందని సూపర్వైజర్ నాగమణి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో జరిగే ప్రతి కార్యక్రమం లో పిల్లల తల్లులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి, హెల్పర్ రాజమణి,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: బాలల దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్, ఉపన్యాస, పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వర్ ముహియుద్దీన్, మహమ్మద్ ఖాజా, ముజ్తహిదుద్దీన్, కార్తీక్, స్వర్ణకుమార్, రాకేష్ రెడ్డి, అబ్దుల్ వకీల్,తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మర్కుక్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చేబర్తిలో బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం చాచా నెహ్రూ చిత్తపటానికి పూల మాలలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన మహేష్ దేశ నాయకుల చిత్ర పటాలను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, నరసింహారావు, రమాకాంతరావు, రవీందర్ రావు, విశ్వేశ్వరరావు, మల్లేశం, ఎం.డి షాబుద్దీన్, ప్రశాంతి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులున్నారు.

నేడు మండలంలో కేపీఆర్ తనయుడి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-తొగుట

మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు పృథ్వి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌తో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలి పారు. మంగళవారం మండలంలోని ఘనపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. బుధవారం మండలంలోని వర్ధరాజ్‌పల్లి, గోవర్ధన గిరి, చిన్న ముత్యంపేట, గుడికందుల, ఘనపూర్, మెట్టు, బండారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ లక్క రాసు ప్రభాకరవర్మ,తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,రైతుబంధు మండల అధ్య క్షుడు బోధనం కనకయ్య,ఎంపీటీసీ కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కుంభాల శ్రీనివా స్,ఉప సర్పంచ్ రాజిరెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు బాలరాజు గౌడ్,గణేష్,రాజశేఖర్,యాదగిరి,రాజి రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆశయాలను బీఆర్ఎస్ బొందపెట్టింది

- టీయూఎఫ్ కరీంనగర్ జిల్లాధ్యక్షుడు కనకం కుమార స్వామి



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన ఉద్యమకారుల ఆశయాలను బీఆర్ఎస్ ప్రభుత్వం బొంద పెట్టిందని తెలంగాణ ఉద్యమకారుల పెడరేషన్(టీయూఎఫ్) కరీంనగర్ జిల్లాధ్యక్షుడు కనకం కుమార స్వామి అగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమకారుడు జేరిపోతుల మధు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమార స్వామి మాట్లాడారు. మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో సుమారు 20 ఎకరాల భూమి అంశాన్ని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కుట్రపూరితంగా వ్యవహరించి తన అనుచరులతో బెజ్జంకి పోలీస్ స్టేషన్ యందు అక్రమ కేసు పెట్టించి పోలీసులతో చిత్ర హింసలకు గురిచేయించాడని అవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులను,యువతను అణిచివేసి స్థానిక ఉద్యోగాలను తన అనుగుణంగా ఉండే వారికి కట్టబెడుతూ మండల వాసులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటెయ్యాలని ఉద్యమకారులు అభ్యర్థించారు. శానగొండ శరత్.తాటిపెల్లి శంకర్,మామిడి మొగిలి,కనకం విద్యా సాగర్,పరకాల పర్శీ,భూతల ఉపేందర్ పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన



నవతెలంగాణ-దౌల్తాబాద్: మండల పరిధిలోని ముబారస్‌పూర్ రెవెన్యూ పరిధిలోని రాయపోల్ మండల పరిధిలోని తిమ్మకపల్లి గ్రామానికి చెందిన ఇప్ప సునీత తన రెండు ఎకరాల పొలంలో వరి సాగు చేశారు. సోమవారం రాత్రి అడవి పందులు వరి పంటను పూర్తిగా నష్టపరిచాయి. రైతు ఫిర్యాదు మేరకు మంగళవారం పంట పొలాన్ని పరిశీలించారు. దెబ్బతిన్న పంట వివరాలను జిల్లా కేంద్రానికి పంపిస్తానని రైతుకు భరోసా కల్పించారు.

గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌ను ఓడిద్దాం

- స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీరుడి స్వామి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ లో ప్రజలందరూ ఏకమై మనకున్న అమూల్యమైన ఓటు ద్వారా కేసిఆర్ కు బుద్ధి చెప్పాలని గజ్వేల్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీరుడి స్వామి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గజ్వేల్‌లో తొమ్మిది సంవత్సరాల్లో చేసింది ఏం లేదన్నారు. గజ్వేల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిండా చూపించాలన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదని, సీఎం కేసీఆర్ ఏం చేసడో చెప్పాలన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, గజ్వేల్ లో ఒక్కరికి ఇవ్వలేదన్నారు.బీసీ బందు, మైనార్టీ బందు, అందరికీ ఇవ్వాలేదని, తెలంగాణలో తొమ్మిది సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వం అందిచలేదన్నారు. ఇంకా ఐదేళు ఉంటే కేసీఆర్ మన భూములమీద గాక మనల్ని కూడా అమ్ముతాడన్నారు. ప్రజలారా ఓటు ఆలోచన చేసి వెయ్యండి మీడియా సాక్షిగా వేడుకున్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి,ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వోగలబోయిన మల్లయ్య,వోగలబోయిన కొమురవెల్లి,మురళి పరుశరాములు,రాజు,మహేందర్,భైరగొని కనకయ్య, బొల్లి శీను, వోగులబోయిన శ్రీను, రమేష్, సురేష్, నరేష్, రాకేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల ఫిర్యాదులను నేరుగా తెలియజేయండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఈ అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబం ధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే.. నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నజీమ్ జై ఖాన్ ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పటాన్‌చెరు మండలం భానూర్‌లో గల భారత్ డైనమిక్స్ లిమిటెడ్(బీడీఎల్), మంజీరా గెస్ట్ హౌస్‌లో బస చేస్తునట్టు తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఉంటే.. 8143658070 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. లేదా ప్రతీరోజు ఉదయం 10 గంటల నుండి 11 గంటల మధ్య భానూర్, బీడీఎల్ మంజీరా గెస్ట్ హౌస్‌లో తనను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని పలు తాండా పంచాయతీలో బీఆర్ఎస్‌కు చెందిన పలువరు నాయకులు మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, కాంగ్రెస్ పార్టీ ఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పట్లోల సంజీవరెడ్డి, పట్లోల్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేసి.. ప్రతీ కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేనవత్ గోపాల్, సురేష్ ఆధ్వర్యంలో సుమారు 80 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. చేరిన వారిలో సురేష్, కిషన్, ప్రహల్లద్, కిషన్, రాములు, వసంత్, యాదు నాయక్, ఛత్రు నాయక్, శంకర్, సంతోష్, రమేష్, వసంత్,శుభాష్, సంజీవ్, నిల్యా నాయక్, సురేష్, రవి బాలు, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా కస్టం మిల్లింగ్ రైస్ (సీఎం ఆర్) డెలివరీ పూర్తి చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం కు సంబంధించి ఏ రోజుకు ఆరోజు ట్యాబ్ ఎంట్రీ చేయాలని డీసీఓ , డీఆర్‌డీఓకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయా లన్నారు. ఇప్పటివరకు 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలు అడిగిన వెంటనే వాహనాన్ని ఏర్పాటు చేసేలా, వాహనాలను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దించుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు లేకుండా సజావుగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డీసీఓ ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లై డీఎం సుగుణ బాయ్, ఏపీడి సూర్యారావు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని వివరించి.. ఓట్లు అడగండి

కార్యకర్తలకు మహిపాల్‌రెడ్డి దిశానిర్దేశం

నవతెలంగాణ-పటాన్‌చెరు



పోరాడి సాధించుకున్న తెలంగాణను దశాబ్ది కాలంలో దేశానికి ఆదర్శంగా సీఎం కేసీఆర్ నిలిపారని.. అయితే ప్రతీ కార్యకర్త గడపగడపకు వెళ్లి జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి.. ఓటు అడగాలని బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ మంగళవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి విద్యార్థి, యువత, సోషల్ మీడియా ముఖ్య నాయకుల సమావేశానికిఎమ్మెల్యే జీఎంఆర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మెన్లు జగన్మోహన్ రావు, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువత, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు చేపట్టే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివిధ రూపాల్లో ప్రజలకు చేరవే యాలని కోరారు. కార్పొరేషన్ చైర్మన్లు జగన్మోహన్ రావు, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు.. ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియా కీలకపాత్ర పోషిస్తున్నదన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు తాజా సమాచారం తెలుసుకునేందుకు వార్త పత్రికలతో పాటు సోషల్ మీడియాపై ఆధారపడుతున్నార న్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందించాలని కోరారు. ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్ అవశ్యకతను వివరించాలని కోరారు. 50 ఏండ్ల పాటు తెలంగాణను పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అమీ న్పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సపనదేవ్, శంకర్ యాదవ్, వివిధ విభాగాల ప్రతినిధులు మెరాజ్ ఖాన్, గూడెం సంతోష్‌రెడ్డి, చెన్నారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణ కాంత్, సందీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిమ మినిస్ట్రీస్ ఆశ్రమంలో బాలల దినోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి



బాలల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని 'ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్' (మహిమ మినిస్ట్రీస్) ఆశ్రమంలో పిఎంకె ఫౌండేషన్ ద్వారా 32 మంది అనాథ పిలలకు కొత్త బట్టలు బహుకరించారు. పిల్లలతో పాటు పట్నం రవితేజ.. కేక్ కట్ చేసి చాక్లెట్స్, బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు ఏ సమస్య ఉన్నా.. పట్నం మాణిక్యం ఫౌండేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

ఇంటింటి ప్రచారంలో నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



పటాన్‌చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ బొల్లారం మున్సిపల్ పరిధిలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా బొల్లారం లోని బాలాజీనగర్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం 6వ వార్డ్‌లో గుండ్ల మహేందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో గడపగ డపకు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గుండ్ల మహేందర్‌రెడ్డి మాట్లా డుతూ.. బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేయాలని.. నీలం మధు ముదిరాజ్‌కి మద్దతు ఇవ్వాలని కోరారు. బొల్లారం మున్సి పాల్టీలో తాగే నీరు కూడా బీఆర్ఎస్ ఇవ్వలేదని.. కాబట్టి ఈ ఎన్నికల్లో బీఎస్పీకి ఓటేసి అధికార పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్య్ర కమంలో కృష్ణ, మన్నెస్వామి, శంకర్, ధర్మారావు, నరేన్, తేజేశ్వరరావు, శ్రీనివాస్, శ్రీను, కృష్ణ, బాలాజీ నగర్ యూత్ సభ్యులు, ఎన్ఎంఆర్ యువ సేన సభ్యులు, ఎన్ఎంఆర్ మహిళా యువసేన సభ్యులు, విజయ, బొల్లారం మున్సిపల్ బీఎస్పీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగ్గారెడ్డికి సీపీఐ మద్దతు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూర్పు జయప్రకాష్‌రెడ్డి(జగ్గారెడ్డి)కి స్థానిక సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ మేరకు సంగారెడ్డి పట్టణంలోని స్థానిక కింది బజార్, అయ్యప్ప టెంపుల్ ఎదుట సీపీఐ కండువా కప్పి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఐ సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు మహబూబ్ ఖాన్, రహ మాన్, తాజుద్దీన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గంగేరి శ్రీహరి సంయుక్తంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో తెలంగాణను ఐదున్నర లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఖాజా, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల అమలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



కాంగ్రెస్ పరిపాలన నిరుపేదలకు వరమని..పార్టీ అధికా రంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతా మని బొల్లారం 15వ వార్డు కౌన్సిలర్ సంతోష్ లక్ష్మారెడ్డి అన్నారు. బొల్లారంలోని పలు కాలనీలోపార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్‌కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత లక్ష్మారెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మునీర్, ఇమ్రాన్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

స్థానిక ఐడీఏ బస్తీలో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పటాన్‌చెరువు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి తరపున ఆయన సతీమణి గూడెం యాదమ్మ పాల్గొని.. విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో గడపగడపకు వెళ్లి.. మహిపాల్ రెడ్డికి భారీగా ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి సంక్షే మంలో దేశానికే ఆదర్శవంతంగా తయారుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఓట ర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు నిహారిక, గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మరెడ్డి, దీప్తి రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొల్లారం మున్సిపల్‌లో జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి యాదమ్మ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి బొల్లారంలోని హనుమాన్ టెంపుల్ నుంచి 3వ వార్డ్ వరకు గడప గడపకు ప్రచా రం నిర్వహించారు. కొలన్ రోజాబాల్‌రెడ్డి మాట్లాడు తూ.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభి వృద్ధి సంక్షేమ పథ కాలతో.. ముచ్చటగా మూడోసారి భారీ మెజారిటీతో మహిపాల్‌రెడ్డి విజయం సాధిస్తాం న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్ష ుడు వి.హను మంత్ రెడ్డి, కౌన్సిలర్లు వేణుపాల్ రెడ్డి, సంధ్య జైపాల్ెండ్డి, సాయి కిరణ్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్పయా దవ్, రాధ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌రూరల్ : పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని.. కాబట్టి ఈ ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్‌నే ప్రజలు ఆశీర్వదిం చాలని మహారెడ్డి శ్రియారెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని చాప్ట కె గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాం. ముందుగా గ్రామంలోని దుర్గమ్మ ఆలయాన్ని దర్శిం చుకుని.. అనంతరం గ్రామంలో ఇంటింటటి ప్రచారాన్ని చేపట్టారు. కేసీఆర్ సారథ్యంలో నారాయణఖేడ్ నియో జకవర్గాన్ని భూపాల్ రెడ్డి అన్ని విధాల అభివృద్ధి చేశాం న్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకు ఓటు వేసి.. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను, నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమ్మ సంగప్ప, శెరితా ండా సర్పంచ్ నెహ్రూ నాయక్, పార్టీ గ్రామాధ్యక్షులు సంతోష్ రెడ్డి, వార్డ్ సభ్యులు తుకారాం రెడ్డి, నవనాథ్, వినోద్, నాయకులు అనంత రెడ్డి, ప్రతాప్ రెడ్డి, విఠల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-జహీరాబాద్



భారత మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. దేశ నాయకుల పాత్రల్లో చిన్నారులు ఒదిగిపోయి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణవేణి పాఠశాలల చైర్మెన్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా పిల్లల్ని అభినందిస్తూ దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ సేవ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రెండు బ్రాంచ్‌ల ప్రధానోపాధ్యాయులు నిజాం, వశిష్ట, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని ఆనంద్‌నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ స్వప్న ఘనంగా చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవతెలంగాణ

నేడు హద్నూర్‌కు మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(బుధవారం) మండలంలోని హద్నూర్‌కు మంత్రి హరీశ్‌రావు రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇన్చార్జి దేవి ప్రసాద్, పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్, భాస్కర్, నరసింహారెడ్డి, గౌసొద్దిన్, మాతంశెట్టి ప్రవీణ్, బక్క రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు

సీపీఐ(ఎం) నుంచి ఆర్.శ్రీనివాస్ బహిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

పార్టీ విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస్‌ను సీపీఐ(ఎం) నుంచి బహిష్కరణ చేస్తున్నట్టు ఆ పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇకనుంచి శ్రీనివాస్‌కు పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. గతంలో పటాన్చెరు నుంచి ఎమ్మెల్యేగా, జెడ్పీటీసీగా పోటీ చేయించి పార్టీ అనేక అవకాశాలు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ పార్టీకి నమ్మకద్రోహం చేయడంతో.. పార్టీ నుంచి బహిష్కరణ చేయటం జరిగిందన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-జోగిపేట

అసెంబ్లీ ఎన్నికలు-2023లో భాగంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని అందోల్-జోగిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓటింగ్ శాతం పెంచాలని, ఓటు హక్కు వినియోగం గురించి మంగళవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాండు, మున్సిపల్ కమిషనర్ తిరుపతిలు మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని ఓటర్లు ఎన్నికల్లో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. వందశాతం ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.నారాయణ, మెప్మ కో ఆర్డినేటర్ బిక్షపతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.వినయ్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

నవతెలంగాణ-జహీరాబాద్



నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి చూసి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు విజ్ఞప్తి చేశారు. మొగుడంపల్లి మండలంలోని మాడ్గి గ్రామంలో టీఎస్ ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, జెడ్పీటీసీ అరుణా విజయ్ మోహన్‌రెడ్డితో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మెంబర్ షేక్ ఫరీద్దై ,లికాం బోర్డ్ మెంబర్ శంకర్ నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, కుత్బుద్దిన్, మాజీ ఎంపీపీలు విజయ్ కుమార్, చిరంజీవి ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు నారాయణ, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్, ఎంపీటీసీ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని ధర్మారం, రేబర్తి, వల్లంపట్ల, మద్దూరు, గాగిల్లాపూర్, మర్మముల గ్రామాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంల,ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని చేశారు. కార్యక్రమంలో సర్పంచులు ఊట్ల రవీందర్ రెడ్డి,నాంపల్లి సవిత చంద్రశేఖర్, సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్,బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు పోగుల మమత బిక్షపతి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, మండల నాయకులు పుట్ట వెంకట రమణా రెడ్డి,కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చెట్క్యూరి తిరుపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు సమన్యాయం

నవతెలంగాణ-దుబ్బాక



కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు సమన్యాయం దక్కుతుందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆకారం గ్రామానికి చెందిన పలువురు బీఎస్పీ నాయకులు మంగళవారం దుబ్బాకలోని చెరుకు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లోకి చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈసారి దుబ్బాక గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామన్నారు. కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మేట ఏసురెడ్డి, మండలాధ్యక్షులు కొంగర రవి, అనంతుల శ్రీనివాస్, ఆకుల భరత్ పలువురున్నారు.

ప్రజా గొంతుక

మల్లికార్జున్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నాయకులు
- ఆర్సీపురం, అమీన్‌పూర్, పటాన్‌చెరు, గుమ్మడిదలలో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-రామచంద్రాపురం

సమస్యలపై ప్రజా గొంతుకగా నిలబడే సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్‌ను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సాయిలు పిలుపునిచ్చారు. రామచంద్రాపురంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ, బొంబాయి కాలనీ పార్క్ ఏరియా, ఎస్సీ బసీ కాలనీల్లో మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలో లక్షలాదిమంది కార్మికులు, పేద ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతు న్నారన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరాడుతున్నదన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని.. కార్మికులకు బీమా వంటి భద్రత సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం రూ.26,000 కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాల అమలు కోసం సీపీఐ(ఎం) పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిం దనాన్నరు. కార్మిక నాయకుడిగా మల్లికార్జున్ కూడా నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాడుతున్నాం న్నారు. కార్మికుడిగా, కార్మిక నాయకుడిగా ఉన్న మల్లికా ర్జున్‌కు మాత్రమే కార్మికుల సమస్యలు తెలుసన్నారు. కాబట్టి అసెంబ్లీలో కార్మికుల పక్షాన గొంతు వినిపిం చాలంటే సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటేసి ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాగా ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్పందన ఉన్నన్నారు. ఈ కార్యక్రమ ంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అశోక్, బాబు రావు, మధుసూదన్‌రెడ్డి, వసంత్, శ్రీనివాస్, నరే ష్, రజినీకాంత్, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను బలపరచండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పేదలకు అండగా నిలిచే సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌ను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి ప్రజా ఉద్యమాలను బలపరచాల్సిన అవసరం ఉందని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యం, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి మాట్లాడుతూ.. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించి కొన్నిచోట్ల సాధించుకోవడం జరిగిందన్నారు. పేదలకు ఎర్రజెండానే ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కాబట్టి సుత్తి కొడవలి చుక్క గుర్తుకు పై ఓటు వేసి కార్మిక నాయకులు మల్లికార్జున్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యకమంలో పార్టీ నాయకులు మహేష్, విష్ణు, వాణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అమీన్‌పూర్



పటాన్‌చెరు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరుతూ అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో పార్టీ నాయకులు, సీఐటీయూ నాయకులు, కార్మికులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు నాయిని నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాడుతున్న మల్లికార్జున్‌కు మద్దతుగా.. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెల్పించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో అమీన్ పూర్ సీపీఎం నాయకులు,సీఐటీయు నాయకులు, కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రచార రథంపై..

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని కాను కుంట, రామ్‌రెడ్డి బాయ్, వీరారెడ్డిపల్లి, మల్లగూడెం తదితర గ్రామాల్లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపిం చాలని కోరుతూ ఇంచార్జ్ మహేం దర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రచా రం రథం ద్వారా మంగళ వారం ఎని ్నకల ప్రచారాన్ని నిర్వహించారు. అహర్నిశలు కార్మిక, కర్షకలోకం సమస్యలపై పోరాడు తున్న మల్లికా ర్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, నాగరాజు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి ఓటుతో గుణపాఠం చెప్పాలి

- 30 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట



రైతులకు మూడు గంటల కరెంటు చాలు అని చెప్పిన రేవంత్ రెడ్డికి ఓటుతో గుణపాఠం చెప్పాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. అందోల్ మండల పరిధిలోని తడమన్నూర్, అక్సనిపల్లీ, బ్రాహ్మణపల్లి, నాదులాపూర్ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. 30ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎలా ఉన్నాయి.. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలా ఉన్నాయో ఓసారి బేరీజు వేసుకోవాలన్నారు. నిత్యం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు మరోసారి అధికారి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టీపీసీ చైర్మెన్ మఠం బిక్షపతి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మెన్ జైపాల్ రెడ్డి, ఎంపీపీ జోగు బాలయ్య, పార్టీ మండలాధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, తాడ్మన్నూర్, బ్రాహ్మణపల్లి, అక్సానీపల్లి, నాదులాపూర్ గ్రామాల సర్పంచ్‌లు కోటిరెడ్డి గారి సంగీత అనిల్‌రెడ్డి, లింగయ్య, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, ఎంపీటీసీలు మమతా రాజు, నందిని నర్సింలు, నాయకులు అశోక్, మహేందర్, ఆంజనేయులు, కమలమ్మ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.



కోహిర్ జనరల్ బాడీ వాయిదా

నవతెలంగాణ-కోహీర్

ఎంపీపీ మాధవి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి అధికారులు, సభ్యులు రాలేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. తిరిగి నిర్వహించాల్సిన తేదీని త్వరలోనే తెలియజేస్తామని ఎంపీడీఓ సుజాత నాయక్ తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

నవతెలంగాణ-పటాన్‌చెరు



బీఆర్ఎస్ ద్వారానే తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మంగళవారం సాయంత్రం పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామం పీఎన్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దశాబ్ది కాలంలో ప్రతీ గ్రామాన్ని ప్రణాళికాబద్ధంగా కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచామన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు.ఆచరణకు నోచుకోని హామీలను ఒప్పిస్తూ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలని కోరారు. బీఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింహులు, ఉప సర్పంచ్ శివకుమార్ గౌడ్, బండి శంకర్, రాఘవేంద్రారెడ్డి, శివారెడ్డి, నరసింహారెడ్డి, మాణిక్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు మురళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలనే..

ఎత్తుకెళ్లారు

నవతెలంగాణ-మిరుదొడ్డి



దొంగలను పట్టుకోవడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలనే దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. మిరుదొడ్డి మండలం చెప్యాల చౌరస్తాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అర్ధరాత్రి దుండగులు 15 సీసీ కెమెరాలను ఎత్తుకెళ్ళారని ఎస్ఐ నరేష్ తెలిపారు. హాస్టల్ ఆవరణలో మొత్తం 16 సీసీ కెమెరాలు ఉండగా ఒకే సీసీ కెమెరా మిగిలిందన్నారు. ప్రిన్సిపల్ ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాల దొంగతనం ఇంటిదొంగల పనినా, లేదంటే ఇతర దుండగులు లోపలికి చొరబడి చేశారా అనే కోణంలో దర్యాప్తు జరుగుతుందన్నారు. హాస్టల్లో దొంగతనం చేసిన దొంగలను పట్టుకోడానికి ఏర్పాటు చేసిన హై క్వాలిటీ సీసీ కెమెరాలను ఎత్తుకెళ్లడం చర్చనీయాంశంగా మారింది. సుమారు రూ.3 లక్షల 50 వేల వరకు సీసీ కెమెరాల ఖరీదు ఉంటుందన్నారు. త్వరలోనే దుండగులను పట్టుకుంటామని ఎస్ఐ నరేష్ తెలిపారు.

మధుమేహ వ్యాధి నివారణే ధ్యేయం



నవతెలంగాణ-బెజ్జంకి
మధుమేహ వ్యాధిని నివారణే లయన్స్ క్లబ్ ధ్యేయమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు భరత్‌సింగ్ తెలిపారు. మంగళవారం ప్రపం చ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండ లంలోని ఆయా గ్రామాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు మధుమహ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ సింగ్ మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి ఇద్దరిలో ఒకరికి తమకు తెలియకుండానే టైప్-2 మధుమేహ వ్యాధితో సతమతమవుతు న్నారన్నారు. మానవ జీవితంలో మధు మేహ వ్యాదికి నివారణకు తీసుకోవాల్సిన సమగ్ర సమాచారాన్ని తెలి యజేస్తూ గత పదమూడు సంవత్సరాలుగా నవంబర్ మాసంలో లయన్స్ క్లబ్ అధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.

ఎంపీని భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపిస్తాం



నవతెలంగాణ-దుబ్బా క రూరల్
వచ్చే ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని, దుబ్బా కలో పక్క గెలుపు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దేనని దుబ్బాక మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, పార్టీ నాయకులు పండారి రాజలక్ష్మణరావు అన్నారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గ్రామ అధ్యక్షులు పాపగారి శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు వన్నెల రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వన్నెల రాజు గౌడ్, గుర్రాల ప్రసాద్, శివ, మహేందర్, వాదర్ రహమాన్, రవి, రాజశేఖర్, పాపగారి శ్రీనివాస్, సాగర్ తదితరులున్నారు

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌నే గెలిపించండి

ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్



నవతెలంగాణ-కోహెడ
రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను కల్పించి, పలు అభివృద్ధి పనులను చేసిన బీఆర్ఎస్‌నే మరోసారి గెలిపించాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని మైసంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదప్రజల కుటుంబాలలో వెలుగులు నింపారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పొలవేని కుమారస్వామి యాదవ్ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-వర్గల్
మండలంలోని మహాత్మా జ్యోతి బాఫూలే రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళ వారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు విద్యార్థినులకు వివిధ రకాల పోటీల నిర్వహించి, చివరి రోజు బహుమతులు అందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. భాస్కర్ రావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జాయింట్ సెక్రెటరీ మద్దిలేటి, డిప్యూటీ సెక్రెటరీ జి. తిరుపతి, హైదరాబాద్ ఆర్సీఓ ఆదిత్య వర్మ, మెదక్ ఆర్సీఓ బి. ప్రభాకర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి. గోవింద రావు, ఏటీపీ కె. భాగ్యలక్ష్మి, డిడబ్ల్యూ జి. భాగ్యలక్ష్మి, లైబ్రేరియన్ పావని, లైబ్రరీ ఇంఛార్జ్ సృజన పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే పేద ప్రజల సంక్షేమం



నవతెలంగాణ-కొండపాక
కాంగ్రెస్ పాలనతోనే పేద ప్రజల అభివృద్ధి జరుగుతుందని నర్సారెడ్డికి ఓటు వేసి ఆదరిం చాలని కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ప్రణవి అన్నారు. మండలంలోని మెదినీపూర్ గ్రామములో తూముకుంట నర్సారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఓటు వేయాలన్నారు.

ఓటరు కార్డులను త్వరగా అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్
ఓటరు కార్డులను ఓటర్లకు త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మెటీరియల్ రూంలను పరిశీలించారు. ఈవీఎమ్ మిషన్లలో వాడే బ్యాటరీలు, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగదారుల సంబంధించి పలు పరికరాలను పరిశీలించారు. జిల్లాలో కొత్తగా దాదాపు 28 వేల ఓటరు కార్డులు ఉన్నాయని, ప్యాకింగ్ ప్రక్రియను వేగవంతం చేసి ఓటరు కార్డు పోస్ట్ ద్వారా అందివ్వాలని ఆదేశించారు. అధికారులు ఈ ప్రక్రియలో అలసత్వం ప్రదర్శించకుండా ఆయా శాఖల సిబ్బందితో ప్యాకింగ్ ప్రక్రియ, డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్ ఉన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు



నవతెలంగాణ-రాయపోల్
నేటి బాలలే రేపటి పౌరులని పాఠశాల తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని ముంగిస్‌పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివలింగం అన్నారు. మంగళవారం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినమును జాతీయ బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ప్రతి ఒక్కరు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు మన్నె ప్రభాకర్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అశ్విని, గ్రామస్తులు మన్నే ప్రభాకర్, మన్నే స్వామి పాల్గొన్నారు.

ఎలక్షన్ టూరిస్టుల మాయమాటలను నమ్మొద్దు

- కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
లీడర్, క్యాడర్ లేని ఎలక్షన్ టూరిస్ట్‌ల మాయమాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హుస్నాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో 2, 14 ,17 వార్డులో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇంటింటి ప్రచారం చేపట్టగా సతీష్ కుమార్‌కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతూ మంగళహారతులతో, కోలాటాలతో, బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ సీఎం అభ్యర్థి కేసీఆర్‌యే అని కాంగ్రెస్, బీజేపీల సీఎం ఎవరో చెప్పాలని ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించారు. ఈ కార్యకమంలో పట్టణ అధ్యక్షులు అన్వర్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్ పాల్గొన్నారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌కు అండగా నిలుద్దాం



నవతెలంగాణ-వర్గల్ : మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌కు అండగా నిలుద్దామని మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి , జెడ్పిటిసి బాలు యాదవ్ , జిల్లా పార్టీ యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం వేలూరులో సర్పంచ్ పాపిరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జహంగీర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్ పంచాయతీ భవనాలు, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్‌ల నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, మురికి కాలువలు నిర్మాణం, పాఠశాలలకు అదనపు తరగతి గదులు తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సర్పంచులు సంధ్యా జానీ, నర్సింహారెడ్డి, నేతలు ప్రవీణ్ గౌడ్, కుమార్, జయపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, పడిగె రాజు, చాంద్ పాషా, మహబూబ్, మల్లేశం, లింగం, ప్రశాంత్, షాదుల్లా పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్ / మిరుదొడ్డి
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే దుబ్బాక ప్రాంతాన్ని సిద్దిపేట తరహా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఏద్దేవా చేశారు. మంగళవారం అక్బర్‌పేట్ భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్, ఏనగుర్తి, చౌదర్ పల్లి, భూంపల్లి, మోతే, చిట్టాపూర్ గ్రామాల్లో చెఱకు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తె బంగారు తెలంగాణ చేస్తానన్న సీఎం కేసిఆర్ తాగుబోతుల తెలంగాణ చేశారని, రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పనలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతూరి వెంకట స్వామి గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత చందు, మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సగౌడ్, ఉపాధ్యక్షులు గజభింకర్ అశోక్ ఉన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక తరగతులు



నవ తెలంగాణ- దుబ్బాక
21 రకాల వైఫల్యాలు కలిగి ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మన భవిత కేంద్రాల్లో ప్రత్యేకంగా తరగతులను నిర్వహిస్తున్నామని జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ శ్రీరంగనాథ స్వామి తెలిపారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని భవిత సెంటర్‌ను ఆయన సందర్శించారు. చిన్నారులను పలు ప్రశ్నలు అడిగి వాళ్ల సమాధానాలతో సంతృప్తి చెందానన్నారు. అనంతరం మన భవిత కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యను బోధిస్తున్న రిసోర్స్ పర్సన్‌లు ఎస్.రమ, పి.యాదగిరిలను ఆయన అభినందించారు.

కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మకండి



నవతెలంగాణ-గజ్వేల్
బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని గజ్వేల్ మండలం బయ్యారం సర్పంచ్ మద్దూర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలకు మోసం మాటలు చెబుతున్నారని సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఓట్ల సమయం వచ్చిందన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూడకుండానే కళ్ళు లేని కబోదులుగా బీజేపీ నాయకులు వేదికల మీద మాట్లాడడం సిగ్గుచేటన్నారు.

బాలచలిమి గ్రంథాలయం ప్రారంభం

నవతెలంగాణ-కొండపాక
కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో బాల చలిమి గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల జ్ఞానం పెంపొందుతుందన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి



నవతెలంగాణ-తొగుట
తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ని భారీ మెజారిటీతో గెలుపించాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసుకోవడంతో సోనియాగాంధీ చెలించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలోకి వస్తే నిరుపేదలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో రెఫరీలుగా రాంనర్సయ్య, హరికిషన్




నవతెలంగాణ -సిద్దిపేట

మెదక్ జిల్లాలోని తూప్రాన్‌లో జరుగుతున్న 33వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు రెఫరీలుగా రాంనర్సయ్య, హరికిషన్‌లు ఎంపికైనట్లు తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి గౌడ్ తెలిపారు. ఈనెల 15 నుంచి 17వ వరకు జరిగే టోర్నమెంట్లో వారు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశం కల్పించిన తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రిఫరిలుగా ఎంపికైన ఇరువురు వ్యాయామ ఉపాధ్యాయులను పేటా టిఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తోట సతీష్, గౌరవ అధ్యక్షులు గన్నె రాజిరెడ్డి అభినందించారు.



బీఆర్ఎస్‌తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ -దుబ్బాక

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18 వార్డులో బీఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జి గుండు భూపేష్ తో కలిసి మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజ మౌళి, గోనె మధు,తుమ్మ భానుచందర్,జాకీర్,పలువురు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి



నవతెలంగాణ -తొగుట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు బారిమెజార్టీతో కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలుపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే కేపీఆర్‌ను గెలిపిస్తాయి



నవతెలంగాణ -మిరుదొడ్డి

ప్రభుత్వసంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేందుకు సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని బీఆర్ఎస్ నాయకులు చారువాక కుమార్ అన్నారు. మండల కేంద్రంలో యూత్ సభ్యులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ సభ్యులు. మల్లేసం, నరేష్, తిరుపతి నవీన్ ప్రశాంత్, ఐలయ్య పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో సునితా లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నర్సాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిటి సునితా లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్ పేర్కొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దత్తత గ్రామం గౌతోజిగూడలో మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డితో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకు మార్, గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి, వార్డు సభ్యులు ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొగాకు నర్సింలు, మహేష్, నగేస్, కృష్ణ, నరెందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని నకిరెకొమ్ముల, పరివేద, శ్రీరాములపల్లి, షేర్‌ఆర్‌అలీనగర్, మైసంపల్లి, కాచాపూర్ గ్రామాలలో కాంగ్రెస్, సీపీఐ శ్రేణులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో ప్రజాధనాన్ని బీఆర్ఎస్ లూటీ చేసిందని, అభివృద్ధి చేసే కాంగ్రెస్‌కి అవకాశం ఇవ్వాలన్నారు. అనంతరం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజూలరెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జీ బస్వరాజు శంకర్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్, నాయకులు దూలం శ్రీనివాస్, చింతకింది శంకరయ్య, రాచూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం




నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్, మనోహరాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్ ఆద్వర్యంలో రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డితో కలిసి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ వినూత్నంగా చికెన్ షాపులో చికెన్ కొడుతూ ప్రచారం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, మండల రైతు సంఘం కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ర్యాకల కృష్ణాగౌడ్, నాయకులు పొట్టొల్ల వెంకట్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, కోనేరు సురేష్, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, ఇర్ఫాన్, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, బండి నరెందర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్ పాషా, మహెదర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా మంగళవారం పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌చారి ఆద్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్‌లు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సీఏసీఎస్ వైస్ చైర్మన్ కొక్కొండ దీపక్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీదర్‌చారి, కౌన్సిలర్ శ్రీశైలంగౌడ్, నాయకులు సత్యలింగం, సత్తార్, కృష్ణ, కొట్టంల ఉపెందర్ పాల్గొన్నారు.

సతీష్ అన్నకే మా ఓటు అంటున్న పల్లె ప్రజలు



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలమంతా సతీష్ కుమార్ వెనుక నడుస్తుందని, పల్లె ప్రజలంతా సతీష్ అన్నకే ఓటు అంటున్నారని విద్యార్థి విభాగం అధ్యక్షులు పుల్లూరు శ్యామ్, యువజన విభాగ అధ్యక్షులు చిట్యాల సంపత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గండిపల్లి, గోవర్ధనగిరి , శ్రీరామ్ తండా, డాక్యనాయక్ తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం ప్రగతి పథంలో నడిపించి, గిరిజన తండాలకు గ్రామపంచాయతీ, లింక్ రోడ్లు, రెండు కోట్లతో గిరిజన భవన నిర్మాణం చేపట్టిన ఏకైక నాయకుడు సతీష్ కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షులు ఇరుగు రమేష్, మండల విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు జగదీశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వర్ధిల్లాలి అజయ్ పాల్గొన్నారు.

ఇకనైనా అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోండి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో అక్రమంగా నిర్మించిన భవన నిర్మాణంపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి తమ చిత్తశుద్ధిని నిరుపించుకోవాలని స్థానిక యువకుడు ఉప్పులేటి బాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ అక్రమంగా నిర్మాణం చేపట్టిన భవనంలో అధికార పార్టీ నాయకులు తమ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించడం అక్రమ నిర్మాణదారునికి అండగా నిలువడమేనన్నారు. అధికారులు త్వరితగతిన తగు చర్యలు చేపట్టాలని కోరారు.

15 వార్డులో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15 వార్డులో బీఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జి గుండు భూపేష్,కౌన్సిలర్ పల్లె మీనా రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ ఎంపీ,బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి,గన్నె భూమిరెడ్డి,మంతూరి శేఖర్,గుడికందుల రాజిరెడ్డి,నియోజకవర్గ హార్డ్ వర్కర్ పండు,పలువురు పాల్గొన్నారు.



హరీశ్‌రావుకే మద్దతు

నవతెలంగాణ -సిద్దిపేట

ఎన్నికలప్పుడు కనపడే వాళ్ల కాదు, ఎల్లప్పుడూ మా కళ్ళముందు ఉండే నాయకుడు, అభివృద్ధి చేసిన హరీశ్ రావుకే మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండల సంపత్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 31, 32 వార్డులలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనక రాజు, కౌన్సిలర్ శ్రీలత రాజులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డుల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ ప్రచారం

నవతెలంగాణ -దుబ్బాక

మెదక్ ఎంపీ,బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా దుబ్బాక పట్టణ కేంద్రంలోని 20 వ వార్డులో కౌన్సిలర్ లోంక రాజవ్వ లచ్చయ్య అధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మహిళా నాయకురాల్లు రాయిని లక్ష్మి, శీరామ్ పుష్ప,కామాజీ అనురాధ,తుమ్మ సువర్ణ, శ్రీరామ్ సంగీత,ఆలేటి సరోజన, నాయకులు లొంక నరేందర్, స్వర్గం శ్రీనివాస్,బింగి కృష్ణ, వేములవాడ సాయి,కృష్ణ,వేములవాడ రాజేందర్, అనిల్, సాయితేజ, పలువురు పాల్గొన్నారు.



గీతా స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్(మనోహరాబాద్)

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా స్కూల్లో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కరస్పాండెంట్ రామాంజనేయులు, పాఠశాల చైర్‌పర్సన్ పి. ఉషా, డైరెక్టర్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, డైరెక్టర్ కౌన్సిలర్ కొడిపాక నారాయణగుప్త, ప్రిన్సిపల్ సీహెచ్ వెంకటకృష్ణారావ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేంరాజ్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్ పాల్గొన్నారు.